# ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..

- అన్ని వర్గాల ప్రజల కష్టాలను తీర్చిన బీఆర్‌ఎస్
- మిషన్ భగీరథ ద్వారా ఇంటి వద్దకే స్వచ్ఛమైన తాగునీరు
- కారు గుర్తుకు మద్దతు ఇచ్చి సహకరించాలి
- కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే సమస్యలన్నీ మన వెంటే..
- ఓట్లడిగేందుకు వచ్చే 'హస్తం' నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్


వాకర్స్,క్రీడాకారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


ప్రచారానికి హాజరైన జనం



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు


మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, నవంబర్ 17 : ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే టూరిస్టులు కాంగ్రెస్, బీజేపీ నాయకులని, వారిని నమ్మితే నట్టేట మునగడం ఖాయమని ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కోడూరు, అప్పాయిపల్లి గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల్లో మంత్రికి పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సదర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ముందు తాగునీటి కోసం పడిన కష్టాలను గుర్తు తెచ్చుకుంటే ఎవరికి ఓటు వేయాలనే నిర్ణయం మీ చేతుల్లోనే ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్య తీరిందన్నారు. 55ఏండ్లు పాలించి పాలమూరును ఎడారి చేశారని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వస్తే జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల నుంచి అన్ని చెరువులు, కుంటలు నింపి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరుకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బాలరాజు, శ్రీధర్, ఊశన్న, వెంకటేశ్, నాగరాజు, పి.వినోద్‌తో పాటు 30మందికి పైగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ రవీందర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, జేపీఎన్‌సీ చైర్మన్ రవికుమార్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, బుచ్చన్నగౌడ్, వెంకటమ్మ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అల్లావుద్దీన్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సింహులు పాల్గొన్నారు.

**పట్టణ రూపురేఖలు మారుస్తాం..**

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 16 : మహబూబ్‌నగర్ పట్టణ రూపురేఖలు మారుస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాల్‌సాహెబ్‌గుట్ట పరిసర ప్రాంతాల్లో శుక్రవారం మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ అర్బన్ ఎకో పార్కును అభివృద్ధి చేశామని, మహబూబ్‌నగర్‌కు ఇరు వైపులా ఐటీపార్కు, బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హన్వాడలో ఫుడ్‌పార్క్, చిన్నదర్పల్లి వద్ద బైపాస్‌రోడ్డు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. శిల్పారామంలో వాటర్‌రైడింగ్, వేవ్‌పూల్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. సాయంత్రం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్, మార్కెట్, 1వ వార్డులో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వార్డు నాయకులు, కౌన్సిలర్లు, మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజివెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, బీఆర్‌ఎస్‌కే జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు రమేశ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

**న్యాయవాదుల చేరిక..**

మహబూబ్‌నగర్/మెట్టుగడ్డ అర్బన్ 17 : మహబూబ్‌నగర్ లీగల్‌సెల్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూటౌన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో 100మంది న్యాయవాదులు గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.100కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిందని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమ కోసం ఈ స్థాయిలో పనిచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు న్యాయవాదులు తెలిపారు. అలాగే హన్వాడ మండలం వేపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వార్డుమెంబర్ జావిద్‌పాషా, గులాబ్ మహమ్మద్, ఎండీ ఫారూఖ్, అజ్జుతోపాటు 50మంది మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రముఖ వైద్యుడు ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్, నాయకులు పి.లక్ష్మారెడ్డి, సీఐటీయూ నాయకుడు వర్థ గాలెన్న తదితరులు గులాబీ పార్టీలో చేరారు.


# నేడు అలంకారోత్సవం

- కొనసాగుతున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు
- భక్తుల రాకతో పులకించిన కాంచనగుహ
- పట్టువస్త్రాలు సిద్ధం చేసిన చేనేతలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న ఆభరణాల ఊరేగింపు


స్వామివారి ఆభరణాలు

ఆత్మకూరు/దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 17 : కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన ఘట్టం అలంకారోత్సవానికి వేదికైన ఆత్మకూరు పట్టణం శోభాయమానంగా ముస్తాబైంది. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అలంకారోత్సవం నిర్వహించనున్నారు. స్థానిక ఎస్‌బీఐలో భద్రపరిచిన స్వామివారి స్వర్ణాభరణాలను ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి చేర్చడమే అలంకార మహోత్సవం. ఆత్మకూరు సంస్థానాధీశులైన ముక్కెర వంశ రాజులు కురుమూర్తిస్వామి, లక్ష్మీదేవిలకు చేయించిన ఆభరణాలు బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించనున్నారు. అనాదిగా వస్తున్న స్వర్ణాభరణాల ఊరేగింపు పట్టణానికి చెందిన గాడి వంశస్తుల ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. గాడి వంశస్తుడైన స్వర్ణకార సహకార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, సేవా అవార్డు గ్రహీత, శృతి జ్యువెల్లర్స్ అధినేత గాడి లక్ష్మీనారాయణ ఈ ఏడాది స్వర్ణాభరణాలను తలపై పెట్టుకొని ఊరేగించనున్నారు. సీఐ కేఎస్ రత్నం, ఎస్సై శ్రీహరి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. అలంకార మహోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరుకానున్నారు.

## కురుమూర్తిస్వామికి పట్టువస్త్రాలు సిద్ధం


మగ్గంపై పట్టువస్త్రాలను నేస్తున్న చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న

అమరచింత, నవంబర్ 17 : కొలిచిన వారికి కొంగు బంగారంగా, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు పేదల తిరుపతిగా పిలుచుకుంటున్న కురుమూర్తి స్వామి ఉద్దాల ఉత్సవానికి పట్టువస్త్రాలను సిద్ధం చేశామని చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పట్టణంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో ప్రత్యేకంగా మగ్గంను తయారు చేసుకుని కురుమూర్తిస్వామి పట్టువస్త్రాలను నియమనిష్టలతో, ఉపవాసలతో నేయడం జరిగిందన్నారు. శుక్రవారం పట్టువస్త్రాల పనులను పూర్తి చేసి శనివారం వేదపండితులతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కురుమూర్తిస్వామి సన్నిధికి తరలిస్తామన్నారు.

# యువకులు కష్టపడి పనిచేయాలి

- బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టాలి
- కోస్గికి కొత్తందాలు తీసుకొచ్చిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- కారెక్కిన వంద మంది కాంగ్రెస్, బీజేపీ నేతలు

కోస్గి, నవంబర్ 17 : కోస్గి మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికే దక్కుతుందని భూగర్భ, గనులశాఖల మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గి మున్సిపాలిటీలోని 9వ వార్డు బీఆర్‌ఎస్ నాయకుడు వెంకట్‌నర్సింహులు ఆధ్వర్యంలో సంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ యువ కార్యకర్తలు 100మంది మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువత బీఆర్‌ఎస్ చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని అవగాహన కల్పించాలని కోరారు. కోస్గి మున్సిపాలిటీకి మంత్రి కేటీఆర్ చొరవతో రూ.80 కోట్ల నిధులు తీసుకొచ్చి అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. బస్‌డిపో, 50 పడుకల దవాఖాన సీసీ రోడ్లు, పార్కులు, రోడ్డు వెడల్పు పనులు, నేషనల్ హైవే, మున్సిపాలిటీ భవనం, కూరగాయల మార్కెట్ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఐదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేశామని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మరోసారి ఆదరిస్తే మరింత ప్రగతి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఉన్నత పదవి ఇస్తామని మంత్రి కేటీఆర్ స్వయంగా ప్రకటించారని, ప్రజలు అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం 8వ వార్డులో పర్యటించి కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయొద్దీన్, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, కౌన్సిలర్లు జనార్దన్, శ్రీనివాస్, బాలేశ్, నాయకులు సాయిలు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి